క్లుప్తంగా

అబాకస్ పోటీల్లో రజత పతకం



రజక పతకం సాధించిన విద్యార్థిని వైషు

చిత్తూరు కలెక్టరేట్: నగరంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని వైషు రజత పతకం సాధించింది. ఈ మేరకు శనివారం గిరింపేటలోని షకీనా ప్రార్థనా మందిరంలో ఆ విద్యార్థినికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రార్థనా మందిరం రెవరెండ్ జోబ్ మాట్లాడుతూ చిన్న వయసులో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో వైషు రజతపతకం సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పతకాలు మరిన్ని సాధించాలన్నారు.

హెల్మెట్ తప్పక ధరించాలి



అవగాహన కల్పిస్తున్న హెచ్‌సీ గజేంద్ర

తవణంపల్లె: ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని హెడ్‌కానిస్టేబుల్ గజేంద్ర తెలిపారు. మండలంలోని వినాయక విద్యామందిర్ స్కూల్లో రోడ్డు భద్రత, ప్రమాదాలు పరిరక్షణపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపినా, మద్యం తాగి వాహనాలు నడిపినా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

హెల్మెట్ అలవాటు చేసుకోండి



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ సాయినాథ్

చిత్తూరు కలెక్టరేట్: ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్‌ను ధరించడం అలవాటు చేసుకోవాలని డీఎస్పీ సాయినాథ్ అన్నారు. మిట్టూరులోని విజయం విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం హెల్మెట్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల పలు చోట్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు తెలిపారు. చైర్మన్ తేజోమూర్తి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల వల్ల నిరంతరం జరుగుతున్న ప్రాణ నష్టాన్ని వివరించారు. యువత అతి వేగంగా వాహనాలను నడపకూడదని చెప్పారు. ఈ ర్యాలీలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



బద్రినారాయణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

చిత్తూరు కలెక్టరేట్: ఆర్‌కే, సీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బద్రినారాయణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని బీవీ రెడ్డి కాలనీలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓం శక్తి అమ్మవారికి విశేష పూజలు

తవణంపల్లె: మండల కేంద్రంలో ఓం శక్తి భక్తులు అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఓం శక్తి ఆలయంలో అమ్మ వారికి భక్తులు దీక్షతో నిత్య పూజలు చేస్తున్నారు. మేల్‌మరవత్తూర్‌కు ఇరుముడులు ధరించిన భక్తులు తవణంపల్లెలో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొన్నారు. విశేష అలంకరణలోని అమ్మ వారిని ఊరేగింపు చేశారు. అమ్మ వారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా దూప దీప నైవేద్యం సమర్పించారు. పూజలు ముగిసిన తర్వాత భక్తులకు అమ్మ వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఓం భక్తి ఆలయ వ్యవస్థాపకులు, గురుస్వామి జి. మణి ఆధ్వర్యంలో శ్యామలమ్మ, ధనలక్ష్మి, భారతి, సుగంధి, అనురాధ ఆధ్వర్యంలో భక్తిప్రపత్తులతో ఓం శక్తి పూజలు నిర్వహించారు. రాత్రి ఓం శక్తి భక్తులు ఇరుముడులతో మేల్‌మరవత్తూరు ఓం శక్తి ఆయలంలో అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకోవడానికి బయలుదేరారు.



ప్రత్యేక అలంకరణలో ఓం శక్తి అమ్మవారు

చిత్తూరు: కట్టమంచిలో మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం



బంగారుపాళెం: అన్నదానం చేస్తున్న నాయకులు



పూతలపట్టు: అన్నదానం చేస్తున్న జిల్లా మహిళా కార్యదర్శి గౌహతిరెడ్డి



జనహృదయ నేత జన్మదిన సంబరం



చిత్తూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న విజయానందరెడ్డి, పార్టీ శ్రేణులు

చిత్తూరు కార్పొరేషన్: జన హృదయ నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమానికి ర్యాలీగా చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయానందరెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. పేదలకు అన్నదానం చేశారు.

- తొలుత స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి విజయానందరెడ్డి కేక్‌కట్ చేసి తినిపించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న మా మధ్య విభేదాలు లేవని స్పష్టం చేశారు. అధికారం లేకపోయినా ఐక్యత చాటుతున్నామన్నారు. ఈ నెల 27న విద్యుత్ చార్జీల పెంపునకు నిరసన, జనవరి 3న విద్యార్థుల సమస్యలపై ధర్నా చేయనున్నట్లు వివరించారు. డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మాజీ చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, పార్టీ మహిళా మాజీ జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి, నగర పార్టీ అధ్యక్షుడు జ్ఞానజగదీష్ మాట్లాడారు. పాలనలో చెరగని సంక్షేమ సంతకం చేసిన జగనన్న ఆరోగ్యంగా ఉండి అధికారం చేపట్టాలని ఆకాంక్షించారు.
- పాతబస్టాండ్ వద్ద నాయకులు కేపీ శ్రీధర్, ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద యువనాయకులు శశిదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి అన్నదానం చేశారు. గిరింపేట సర్కిల్ వద్ద డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి నాయకులకు తినిపించారు. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద కో–ఆప్షన్ సభ్యులు అను ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. తదుపరి ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింతలకు, రోగులకు బ్రెడ్, పండ్ల ప్యాకెట్లను అందజేశారు. దర్గా సర్కిల్ వద్ద నాయకులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో, గాంధీరోడ్డులో పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సూర్యప్రతాప్‌రెడ్డి, నాయకులు శరవణ ఆధ్వర్యంలో, కట్టమంచిలో యువనాయకులు మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో, మురకంబట్టులో టౌన్‌బ్యాంకు మాజీ చైర్మన్ రాంగణేష్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. కట్టమంచిలో మహిళల కోలాట కార్యక్రమంలో వారితో పాటు విజయానందరెడ్డి కాసేపు కోలాటం ఆడారు. సంతపేటలో నగర పార్టీ అధ్యక్షుడు జ్ఞానజగదీష్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు సరళమేరి, లీనారెడ్డి, అంజలి, భాగ్యలక్ష్మి, ప్రతిమరెడ్డి, లక్ష్మణస్వామి, మధురెడ్డి, శిరీష్‌రెడ్డి, హేమారెడ్డి, ప్రేమ్, మనోహర్, కల, భారతి, మదన్, సంపత్, దినేష్, సాయి, పయణి, రాజశేఖర్, సురేష్, యశ్వంత్, అల్తాఫ్, నారాయణ, కృష్ణారెడ్డి, శివారెడ్డి, రవిరెడ్డి, అమరా, అప్పాజీ, చిట్టి, శ్రీనివాసన్, చంద్ర, ఢిల్లీప్, సత్య, మనోహర్, శివరెడ్డి, విక్కీ, చామంతి, సద్దాం, హరీషారెడ్డి, శివ, శివకుమార్, నౌషద్, అన్బు, పిచ్చాండీ, మారన్, ధనకోటి, శేఖర్, రాజశేఖర్, చల్లాముత్త, చక్రి, మురళీరెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.

ఎల్‌బీ పురంలో..

స్థానిక ఎల్‌బీ పురంలో శనివారం రాత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు. విజయానందరెడ్డి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు శివ, అంజలిరెడ్డి, సుదర్శన్, సయ్యద్, ఢిల్లీ, వినోద్ పాల్గొన్నారు.

గుడిపాల మండలంలో..

గుడిపాల: మండలంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం సీనియర్ నాయకులు రెడ్డప్ప, రవీంద్రారెడ్డితోకలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మొగిలిరెడ్డి, సంపత్, క్రిష్ణమూర్తి, చిట్టిబాబు, సైమాన్, విక్టర్, యోవాన్, రమేష్, ప్రతాప్‌రెడ్డి, రాజేష్, సుశేంద్రా, శివ, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా జగనన్న

బంగారుపాళెం: ప్రజా సంక్షేమానికి చిరునామా జగనన్న అని పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సుబ్ర మణ్యం, ప్రకాష్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, కాపు నాయకుడు గోవిందరాజులు మాట్లాడారు. అనంతరం అన్నదానం చేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం దళిత యువత ఆధ్వర్యంలో భారీ కటౌట్‌కు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. మండలంలోని ముంగరమడుగులో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నాగనాజ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భారతి, మాలతి, శ్రీనివాసులు, నాయకులు కృష్ణమూర్తి, సర్దార్, కామరాజు, శరత్‌రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, దత్తాత్రేయరెడ్డి, ఎల్లప్ప, మొగిలీశ్వర, అమరనాథ్, కిషోర్ కుమార్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, మహేంద్ర, గజేంద్ర, జగదీష్, పాలా క్షిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, అరుణామల్ రెడ్డి, రఘుపతిరాజు, సుహేల్, షాకీర్, ఫిరోజ్ అహ్మద్, త్యాగరాజులు, ఈశ్వర్‌రెడ్డి, హరి, భాను ప్రకాష్, విజయకుమార్‌రెడ్డి, ముబారక్, ఖాదర్, రఘు పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూతలపట్టులో సంబరాలు



కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్, మండల నాయకులు

పూతలపట్టు (కాణిపాకం): పూతలపట్టు మండలంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా కార్యదర్శి గౌహతిరెడ్డి కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. బ్రెడ్లు, పండ్లు పంపిణీచేశారు. మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం అల్పాహారం అందించారు. కార్యక్రమాల్లో మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు తలపులపల్లి బాబురెడ్డి, అమరనాథ్, సుధాకర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, నాయకులు రాజరత్నంరెడ్డి, వైస్ ఎంపీపీలు మురళి, ద్వారకనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దేవకీ, సర్పంచ్ మాసిల్లామణి, ఉప సర్పంచ్ చిట్టి లోకనాథరెడ్డి, దయాశంకర్‌రెడ్డి, చిట్టిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ఐరాల: వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను స్థానిక బజారు వీధిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మోహన్, వైస్ ఎంపీపీలు నిత్య, రోజా, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్లు మోహన్‌రెడ్డి, జగ్నునాథరెడ్డి, మండల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచి పెట్టారు. ఎంపీపీ ప్రతాప్‌సుందర్‌రాయల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు హరిరెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాంధీబాబు, పార్టీ శ్రేణులు హరికృష్ణారెడ్డి, రమణారెడ్డి, కిషోర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, రవిరెడ్డి, మధుకుమార్, సాయిరెడ్డి, పెదబాబురెడ్డి, విక్రంరెడ్డి, తేజారెడ్డి, దూర్వాసులు రెడ్డి, గణేష్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి,గణేష్, దామోదరం, దయాకర్ రెడ్డి, కోదండ, బాబురెడ్డి, విజయ్, శివాజిరెడ్డి, యుగంధర్, ఛంటిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదమరి మండలంలో...

యాదమరి(కాణిపాకం): యాదమరిలో జగనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. జెడ్పీ వైస్ చెర్మన్ ధనంజయరెడ్డి భారీ కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు హరిరెడ్డి, రవి, మాజీ జెడ్పీటీసీ మనోహర్, మండల పార్టీ యూత్ నాయకులు కార్తీక్ రెడ్డి, గజేంద్ర, సురేష్, కోటిమందడి, రమేష్, సుబ్రమణ్యం, పరందామగౌడ్, పయణి, భాస్కర్, చాణక్య నాయుడు పాల్గొన్నారు.



చిత్తూరు: ప్రభుత్వఆస్పత్రి వద్ద అను ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న నాయకులు



చిత్తూరు: ఎంఎస్ఆర్ సర్కిల్ వద్ద శశిదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం



తవణంపల్లె: కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకుంటున్న పార్టీ శ్రేణులు



ఐరాల: కేక్ కట్ చేస్తున్న నాయకులు



చిత్తూరు: గాంధీరోడ్డులో సూర్యప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు









గుడిపాల: అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, బంగారుపాళెం: ముంగరమడుగులో అన్నదానం, యాదమరి: కేక్‌కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి, చిత్తూరు: దర్గాసర్కిల్ వద్ద ఇమ్రాన్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న నాయకులు

గణితమంటే భయపడాల్సిన అవసరం లేదు



గణిత దినోత్సవం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

చిత్తూరు కలెక్టరేట్: విద్యార్థులు గణితమంటే భయపడకుండా నేర్చుకోవాలని బృందావన్ సీబీఎస్ఈ స్కూల్ చైర్మన్ శైలజాకుమారి అన్నారు. సంతపేట వద్ద ఉన్న ఆ పాఠశాలలో శనివారం ముందస్తుగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గణితంపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని తెలిపారు. సులభంగా గణితాన్ని ఏ విధంగా నేర్చుకోవాలో మెలకువలు తెలుసుకోవాలని చెప్పారు. అనంతరం రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు పోటీల్లో గెలుపొందిన సెల్వకుమార్, పూర్ణిమకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో, ఎంపీడీవో

గంగాధర నెల్లూరు: మండలంలోని పెద్దకాల్వ గ్రామ సచివాలయాన్ని శనివారం చిత్తూరు డీపీవో సుధాకరరావు, ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి తనిఖీ చేశారు. డీపీవో మాట్లాడుతూ పంచాయతీల్లో వున్న చెత్త సంపద కేంద్రాలను ఈ నెల 31లోగా వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. చెత్త సేకరణను పీఆర్‌వన్ యాప్‌లో నమోదు చేయాలని, ప్రతి గురువారం వర్మీకంపోస్ట్, నిల్వ ఉన్న చెత్తను విక్రయించి ఆదాయాన్ని పంచాయతీ అకౌంట్లో జమ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద కాల్వ పంచాయతీ సెక్రటరీ డి.కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంటు



ఆర్వో ప్లాంటు ముందు పిల్లలతో ట్రస్టు నిర్వాహకులు

పలమనేరు: పట్టణ సమీపంలోని డా.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పరిశుద్ధమైన మంచినీటిని అందించేందుకు స్థానిక సాహితీ సమర్థసేవా ట్రస్టు నిర్వాహకులు వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. దీంతోపాటు విద్యార్థినులకు అవసరమైన క్రీడాసామగ్రి, యూనిఫామ్‌ను వితరణగా అందజేశారు. రూ.3.10లక్షల విలువైన సౌకర్యాలను చేసినందుకు నిర్వాహకులు శ్యామ్‌కోటేశ్వర్, అపర్ణ, పద్మజలను కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వర్, జనార్దన్, అరుణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మండలాభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ మోహన్

ఐరాల: ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితోనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ మోహన్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా అధికారులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి నివేదికలను వివరించారు. ఎంఈఓ రుషేంద్రబాబు మాట్లాడుతూ మండలంలో 3 నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు, గణితం సబ్జెక్టులపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్లస్ కళాశాలలో జనవరి నుంచి నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందజేస్తామన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని, కాణిపాకం పీహెచ్‌సీ పరిధిలో ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తున్నామని ఎంపీహెచ్‌ఈఓ శివయ్య తెలిపారు. మండలంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఏపీఓ సంధ్య తెలిపారు. గోకులం షెడ్లు వేగవంతంగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. భవనంపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని, నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని నాంపల్లె సర్పంచ్ సర్వ సభ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ధనలక్ష్మి, వైస్ ఎంపీపీలు నిత్య, రోజా, జెడ్పీటీసీ సుచిత్ర, కో–ఆప్షన్ మెంబర్ హారూన్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.